తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : [illegible]
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
25 జూలై 2025
సంపుటి : 2
సంచిక : 344
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం

## 2.0 ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత్, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే

## క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

- అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు
- చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం
- అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన



అమరావతి,(తరంగాలు)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమారవతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

మిగతా 2లో

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్

తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్



హైదరాబాద్,(తరంగాలు)

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు
ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన

- మిగతా 2లో పేజిలో



## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

- రాహుల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం
- రాహుల్‌కు విషయాలన్నీ వివరించామం
- మహేశ్ కుమార్ గౌడ్

వివరాలు 2లో



2లో

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి.
- లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి.
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష



## ఎపిలో పెట్టుబడుల వెల్లువ

2లో


- ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్,
- డ్రోన్,ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టబుడులు
- క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ
- స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక
- పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం
- నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు

## దేశానికి దిశ చూపేలా

# తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగీ సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కుటగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినలో బీసి కాదు...కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు

మిగతా 2లో



న్యూఢిల్లీఐ(తరంగాలు)

స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,(తరంగాలు)

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే

మిగతా 2లో

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

శుక్రవారం 25-7 -2025

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి పేజి (తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## భారత టెక్కీలను దూరం పెట్టండి

వాషింగ్టన్,జూలై24గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం



న్యూఢిల్లీ,జూలై24 తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.

దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు


న్యూఢిల్లీ,జూలై24 రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉధ్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు.

## పవన్‌కు సిఎం చంద్రబాబు, లోకేశ్ అభినదనలు

(మొదటి పేజి (తరువాయి)

ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వీక్షించారు.

ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ- సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ అద్భుత నటనతో ప్రేక్షకు లను కట్టిపడేశారని కొనియాడారు. ప్రేక్షకు ను రంజింప చేయడానికే కాకుండా ఆలోచిం పచేయడానికి ఈ చిత్రం తీశారని అభివర్ణించారు. ఈ సినిమాలో మల్లయుద్ధం హైలెట్ అని... అన్నివర్గాల ప్రజలను పవన్ కల్యాణ్ మెప్పించారని చెప్పుకొచ్చారు. ఔరంగజేబు చేసిన అకృత్యాలు దాష్టికాలను ఈ చిత్రంలో బాగా చూపించారని కొనియా డారు. జిజియా పన్ను కట్టకపోతే ముస్లిమేతరులను వేధించిన తీరును బాగా చూపించారని ఉద్ఘాటించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసిన ఔరంగజేబుపై సినిమా



చేయడం చాలా సాహసమని నొక్కిచెప్పారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టిన వీరుల కథలను సినిమాగా తీసినందుకు పవన్ కల్యాణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఎంతో కష్టపడి తీసిన ఈ మూవీని ప్రేక్షకులు ఆదరించాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కోరారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి.




ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

(మొదటి పేజి (తరువాయి)

సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు.

## మద్యం కేసులో నిజాలు వెలికి తీయాలి

విజయవాడ,జూలై24 గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకో ంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంద న్నారు. డిస్టలరీల వద్ద కమిషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు- వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు- అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు.కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు.

## ఎపిలో పెట్టుబడుల వెల్లువ



అమరావతి,జూలై24

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపిందిమంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు.

మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు.

## క్రాంతి హాస్పిటల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్...





మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జులై.24, (తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రాంతి హాస్పిటల్ ని గురువారం ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించినమహబూబాబద్ నియోజకవర్గంశాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, సుదూర ప్రాంతాల నుంచి వైద్య నిమిత్తం వచ్చే నిరుపేద వారికి అందుబాటులో నాణ్యమైనవైద్యంఅందించాలని, సామాజిక సేవ సాటి మనిషికి సహాయం చేసే అత్యంత గౌరవప్రదమైన వైద్య వృత్తిలో మరింత అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హాస్పటల్ యాజమాన్యం శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్,బండారు దయాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, బాదావత్ పవన్ నాయక్, రఫీ ఖాన, ఎండి రషీద్ ఖాన్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఘనంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలు



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జులై. 24, (తరంగాలు)
గురువారం కేసముద్రం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా కేకును కట్ చేసి నిర్వహించినారు. మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్,సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్,మాజీ సర్పంచులు సరితరమేష్,యనమల్లప్రభాకర్, పనికిరాకొమరమల్లు ,ఏర్పులకుమారస్వామి,మాజీ వార్డు సభ్యులు పార్టీ నాయకులు పార్టీ ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 10న కేసముద్రం స్టేషన్ లో ముత్యాలమ్మ బోనాలు



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూలై 24, (తరంగాలు)
వచ్చేనెల 10 న ఆదివారం రోజున కేసముద్రం స్టేషన్లో ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించేగ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగ మహోత్సవం కొరకు అన్ని కుల సంఘాల పెద్దమనుషులు గురువారం సమావేశం ఏర్పాటు చేయనైనదని ఈ మేరకు వాస్తు జ్యోతిష్య పురోహితులు, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మండల అధ్యక్షులు ఆరిందుల ప్రభాకరాచార్యులు గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించుటకు ముహూర్తమునిర్ణయించనైనదని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, మాజీ వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు, రవీంద్ర చారి ,టేకుల శ్రీను, యాదగిరి ,మల్లయ్య, కుమార్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాల రోడ్డును వెంటనే నిర్మించాలి

- పాఠశాలలో మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలి
- స్థానిక ఎమ్మెల్యే అధికారులు పట్టించుకోవడం లేదు
- మోడల్ స్కూల్ ను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



గణపురం, జూలై 24 తరంగాలు:
మోడల్ పాఠశాల రోడ్డును వెంటనే నిర్మించాలని పాఠశాలలోని మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకుల బృందం మోడల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 400 మంది విద్యార్థిని విద్యార్థులున్న మోడల్ పాఠశాలలో మరుగుదొడ్లు పని చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా బాలికల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలో ఈ పరిస్థితి ఉందని విమర్శించారు. పాఠశాలకు వెళ్లే రోడ్డుకు శిలాఫలకం వేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. కేవలం శిలపలకాలికే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమవుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డును నిర్మించడంతోపాటు పాఠశాలలోని మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి విద్యార్థులకు వినియోగంలోకి వచ్చేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. స్పందించకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు గణపురం మాజీ పీ ఏ సిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి చెల్పూర్ మాజీ సర్పంచ్నడిపెల్లి మధుసూదన్ రావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్ పిన్నింటి శ్రీనివాసరావు కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్ చాడ క్రిస్టసామి గండు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) ఆధ్వర్యంలో మూడు దశల పోరాటం.
- మొదటి దశలో భాగంగా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మండల స్థాయిలో తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పణ
- విద్యారంగంలో పేరుకుపోయిన 51 సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నపం.
- ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలి. సిపిఎస్ ను రద్దు చేయాలి.
- 317 బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి.
- టి పి టీ ఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, యుటిఎఫ్ అధ్యక్షులు భూక్య శ్రీను, డి టి ఎఫ్ అధ్యక్షులు కీర్తి నాగయ్యల డిమాండ్ .



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జులై 24, (తరంగాలు)ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రభుత్వం ముందుంచిన దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి, డిఏ, ఏకీకృత సర్వీస్ రూల్స్ మొదలగు 51 అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టిపిటిఎఫ్ మహబూబాద్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామ్ నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడం లో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాటసమితి( యు.ఎస్.పి.సి ) చేపట్టిన మూడు దశల పోరాటం లో, మొదటగా మండల కేంద్రంలో తహసిల్దార్ కువినతిపత్రంసమర్పించాలన్న పిలుపు మేరకు గురువారం మండలంలోని యు. ఎస్. పి. సి. భాగస్వామ్య సంఘాలైన టీ.పి.టీ. ఎఫ్, డి. టీ. ఎఫ్. సంఘాల నేతృత్వంలో కేసముద్రం మండల తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, యు.టి. ఎఫ్ అధ్యక్షులు భూక్య శ్రీను, డి టి ఎఫ్ అధ్యక్షులు కీర్తి నాగయ్య లు మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉపాధ్యాయులకు ,విద్యారం గానికి సంబంధించిన అనేక సమస్యలను పెండింగ్లో ఉంచిన గత ప్రభుత్వాన్ని గద్దె దించామని అన్నారు. కానీ ఏరి కోరి తెచ్చుకున్న ఈ ప్రజా ప్రభుత్వం కూడా ఆ సమస్యలను అలాగే కొనసాగించి ఉపాధ్యాయుల పట్లనిర్లక్ష్యంగావ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇచ్చిన ఉచితాల హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం పరుగులు తీస్తుందని విమర్శించారు. కానీ ఉద్యోగస్తులకు మాత్రం హక్కుగా రావాల్సిన వాటిని పెండింగ్లో పెడుతఎందని వాపోయారు. విద్యారంగంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పిఆర్సి ,డి ఏ లు ప్రకటించాలని,,ఏకీకృత సర్వీసు రూల్స్ రూపా దించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుచేయాలని,కస్తూరిబాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని, గురుకుల వ్యవస్థను తొలగించి గ్రామాలలో ఉండే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఆ రోజె అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహరాజు, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కు మార్, జి. శ్రీనివాస్, తండా సదానందం ,జిల్లా కౌన్సిలర్ సదయ్య, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి లావుడ్యా భద్రాసింగ్, కార్యదర్శి భట్టు భద్రు, డి టి ఎఫ్ జిల్లా కౌన్సిలర్ గంగుల శ్రీనివాస్, కార్యదర్శి సుంకరి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ తరగతుల తో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాద్రి ప్రతినిధి జూలై 24/తరంగాలు/
రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు మరియు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్ధవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.



వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ మోడల్ స్కూల్ డైరెక్టర్ దుర్గాప్రసాద్



జఫర్గడ్ జులై 24,(తరంగాలు): మోడల్ స్కూల్ ని తెలంగాణ మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ గురువారం సందర్శించారు. అన్ని తరగతి గదులు తిరుగుతూ ఉపాధ్యాయుల బోధనను, విద్యార్థుల అభ్యసనను పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళికలను అన్ని రకాల రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, బోధనాభ్యాసన గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. అలాగే ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు చేశారు. రాబోయే వార్షిక పరీక్షల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్లో మరింత మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ ని ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్ ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మోడల్ స్కూల్స్ నోడల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వేణుగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

"ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు.



పాలేరు ఆర్సీ, 24జూలై (తరంగాలు). పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రం లో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డైనమిక్ లీడర్ కల్వకుంట్ల తారక రామారావు. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కూసుమంచి బస్టాండ్ సెంటర్లో బాణసంచా కాల్చి .కేక్ కట్ చేసి భారీ ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆకస్మికంగా హాస్టల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో చాలా జాగ్రత్త వహించాలి... ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జులై. 24, (తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన,ఎస్సీ బాలుర హాస్టల్ ను మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్ రూమ్, కిచెన్, త్రాగునీటిని, టాయిలెట్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్,బండారు దయాకర్, యూత్ జిల్లా నాయకులు అజ్మీర సురేష్ నాయక్, బాదావత్ పవన్,రఫీ ఖాన్, రషీద్ ఖాన్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్



జఫర్గడ్ ప్రతినిధి, జులై 24,(తరంగాలు): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు 24 జూలై 2025 గురువారం రోజున జఫర్ గఢ్ మండలం తహశీల్దారు బైరెడ్డి రాజేష్ రెడ్డికి వినతి పత్రాలను సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేసి ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని కోరారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని కోరారు.విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాను నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాదులో మహాధర్నాను చేపడతామని జయప్రకాశ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ నాయకులు యూటీఎఫ్ మండల అధ్యక్షుడు భూక్యా వంశీకృష్ణ,డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పబ్బా వేణుగోపాల్,గాదె వెంకట స్వామి,వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో అసంపూర్తిగా వదిలేసిన పనులను తక్షణమే పూర్తి చేయాలి

## సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్, ప్రతినిధి,జులై. 24, ( తరంగాలు)మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు నందమూరి నగర్ పాఠశాలను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్దిరెడ్డి నేడు పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత బడిబాట కార్యక్రమంలో నందమూరి నగర్ పాఠశాలలో అసంపూర్తిగా వదిలేసిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కిచెన్ టాయిలెట్ కిటికీలు కలరింగ్ మరియు నీటి సమస్య వీటిని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి గత బిఆర్ఎస్ హయాంలో అసంపూర్తిగా వదిలేసినటువంటి పనులన్నీటిని పూర్తిచేసేలా చొరవ చూపాలని కోరారు పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చొరవచూపి పెండింగ్ లో అసంపూర్తిగా వదిలేసిన పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, అంగన్వాడీ టీచర్ సౌమ్యశ్రీ,, ఉపాధ్యాయులు రాము, రఘు,లావణ్య,మహేశ్వరి మరియు25వ వార్డు సిపిఐ నాయకులు మంద శంకర్ తండా శ్రీనాథ్. పాల్గొన్నారు



# శ్రీవేదాద్రిలక్ష్మీనరసింహస్వామి యాగంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



జూలై 24 తరంగాలు ప్రతినిధి వెల్జాల్ గ్రామంలోశ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధి లోపల శ్రీ లక్ష్మీ సుదర్శన నరసింహయాగాన్నినరసింహయ్య శర్మ, శ్రీనివాస్ మూర్తి, ఆదిత్యుని మురలీధర్ శర్మ బృందం ఆధ్వర్యంలోఎం తోఘనంగాయా గంనిర్వహిం చబడింది.ముఖ్య అతిథులుగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ, ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ ముదిరాజ్, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి,శతాబ్ది టౌన్షిప్ ఎండి, కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి, మల్లి కేడీ అంబజి, మాజీ ఉప సర్పంచ్ లు నరసింహులు, అజీజ్, నాయకులు, గ్రామస్తులు, పరిసర గ్రామాల భక్తులు, అశోక్ బాబు,నరేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్,నాగేష్, విష్ణువర్ధన్ యాదవ్,శేఖర్, విజయ్,సంపత్, యూసుఫ్,పాపయ్య, రామచంద్ర రెడ్డి , శేఖర్.భాస్కర్,భూపతి రెడ్డి, తిరుపతిరెడ్డి,డేవిడ్, రేను రెడ్డి,గణేష్, యాదగిరి, నరసింహారెడ్డి,రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నరేష్, హరి మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గ్రామస్తులు పరిసర గ్రామంలో భక్తులు విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయం చేశారు.

# కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్





కల్వకుర్తి.జులై 24 తరంగాలు ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్. ఐపీఎస్. ఈ రోజు ఉదయం సుమారుగా పదకొండు గంటలసమయంలో నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఎవరికీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.తనిఖీ లలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డులనుపరిశీలించడంజరిగింది.ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ రిజిస్టర్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషన్ లను నమోదు చేస్తున్నారా లేదా రోజుకి ఎన్ని పిటిషన్ లు వస్తున్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారని రిసెప్షన్ మహిళా కానిస్టేబుల్ మహాలక్ష్మి అడిగి తెలుసుకొని తగు సూచనలు ఇవ్వడం జరిగింది.తదుపరి పోలీస్ స్టేషన్ లాక్ అప్ రూమ్ ని పరిశీలించడం జరిగింది.డ్యూటీ లో వున్న ప్రతి ఒక్కరు యూనిఫామ్ ని సరిగ్గాసరియై నవిధంగానిబ ంధనలకు అనుగుణంగా ధరించాలని చెప్పడం జరిగింది.మళ్ళీ ఇలాంటి తప్పులు పునరావృతం అయితే క్రమశిక్షణ చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.తదుపరి సీ.ఐ. నాగార్జున,డి.ఎస్.పి. వెంకట్ రెడ్డి తో మాట్లాడుతూ ఇటీవల జరిగిన దొంగతనాల ఇన్వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చిందిఅ నితెలుసుకున్నారు. కల్వకుర్తి పట్టణం లో జరిగిన దొంగతనాలను చేధించి, దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ ముమ్మరం చేయాలనీసూచించారు .మరియు పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు లేకుండా చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలనిసూచించారు.కల్వకుర్తి పట్టణం శరవేగం గా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఇందులో కాలనీ లు పెరుగుతుండడం తో కొన్ని కాలనీలు దూరంగా ఉండి జనసంచారం తక్కువగా వున్న ప్రాంతాలలో తప్పకుండ ఆయా కాలనీ ప్రజలు,కాలనీ సంఘాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై24(తరంగాలు) ఖమ్మం : హ్యూమన్ ట్రాఫికింగ్,మనీలాండరింగ్ కేసులో బెంగళూరుకు చెందిన దామ విజయ్ కుమార్ ను అరెస్టు చేశామన్నారు. ఖమ్మం కి చెందిన రిటైర్డ్ టీచర్ ని,బెదిరించి సుమారు 26 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు లక్కిరెడ్డిపల్లి గ్రామం,అన్నమయ్య (కడప) జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి.సునిల్ దత్ తెలిపారు.కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన

రిటైర్డ్ టీచర్ కి ఫోన్ లో హ్యూమన్ ట్రాఫికింగ్,మనీ లాండరింగ్ కి పాల్పడ్డారని,బెంగళూరు పోలీసులమని,డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలు దఫాలుగా సుమారు 26 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ.20 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన దామ విజయ్ కుమార్,వయస్సు 22 సం" లు అను వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ లోని, అన్నమయ్య జిల్లాలోని,లక్కిరెడ్డి పల్లి లో అరెస్టు చేసినట్లు, నిందితుడి ని సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి,రిమాండ్ కి తరలించామన్నారు.

## కాశీబుగ్గ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



వరంగల్ టౌన్ / జులై 24( తరంగాలు)
ఈరోజు కాశీబుగ్గ చౌరస్తాలో 19వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చిలువేరు పవన్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ తెలంగాణరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా తెలంగాణ తొలి మేయర్ వరంగల్ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా భారీ కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి ఇక్బాల్, గోరంట్ల మనోహర్, పుల్ల రమేష్, బూషిపాక రవి, కంచ సంపత్, కలివేలు శేషు, చిమ్మని గోపి, కొడారి రవి, మంతెన అమ్రేష్, బానోతు కిరణ్ నాయక్, చెన్నూరి కిషోర్, రాజ్ కుమార్ వేముల బిక్షపతి, జక్కి యుగంధర్, శ్రీకాంత్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరులో చిక్కుకున్న ఐదుగురు గేదెల కాపర్లు

**ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో 5గురు ప్రాణాలు కాపాడిన అధికారులు**



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై24(తరంగాలు) ఖమ్మం జిల్లా,చింతకాని మండలం, చిన్న మండవ గ్రామంలో ఐదుగురు గేదెల కాపరులు గేదెలు తోలుకొని మున్నేరులోనుండి వస్తూ ఉండగా అకస్మాత్తుగా వరద ఉధృత పెరిగి మున్నేరులో చిక్కుకుపోయారు. చింతకాని ఎస్ఐ తో పాటు ఉన్నతాధికారులు అందరు కూడా వారిని రక్షించే ప్రయత్నంలో ఉండగా
కుల గణన సర్వే ప్రెసెంటేషన్ పని పై ఢిల్లీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో వెంటనే ఉన్నతాధికారులు కూడా రంగంలోనికి దిగారు.అధికారులతో పాటు ఎన్ డి ఆర్ ఎస్ బృందాలు కూడా రంగంలోకి దిగాయి.గేదెలు మేపుకునేదుకు వెళ్లి అకస్మాత్తుగా పెరిగిన వరదలో చిక్కున్న వారిని సురక్షితంగా ఎన్ డి ఆర్ ఎస్ బృందం వారిని సురక్షితంగా రక్షించింది.ఐదుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరడంతో గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తూ ఇటు ఉన్నత అధికారులకు,ఎన్డీఆర్ఎస్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.అత్యంత ముఖ్యమైన పనిలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గ్రామస్థులు ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖమ్మం మున్నేరు వరద ప్రవాహం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన మంత్రి తుమ్మల



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై24(తరంగాలు) ఖమ్మం : ఖమ్మం నగరంలో మున్నేటి వరద ప్రవాహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పరిశీలించారు. ఖమ్మం జిల్లాతో పాటు మున్నేటికి ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మున్నేరు ఉదృతంగా ప్రవహిస్తోంది.మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.మున్నేటి వద్ద నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ తో పాటు ఉన్నతాధికారులతో తుమ్మల మాట్లాడారు.గత ఏడాది కనీవిని ఎరుగని రీతిలో మున్నేటికీ ముప్పు ముంచుకొచ్చి వరదల కారణంగా వందల మంది నిరాశ్రయులు అయ్యారని,మళ్లీ అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తుమ్మల అధికారులను హెచ్చరించారు మున్నేరు పరివాహ ప్రాంతంలో ఉన్న ప్రజలు కూడా అధికారులతో సహకరించాలని,సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు.
ఖమ్మం నగరంలోని వెంకటేష్ నగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ,పద్మావతి నగర్ కాలనీ,బొక్క లగడ్డ ప్రాంతాలకు చెందిన ప్రజలను అప్రమత్తం చేయాలని తుమ్మల అధికారులకు సూచించారు ఎప్పటికప్పుడు మున్నేటి పరిస్థితిని వరద ప్రవాహాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.వర్షం పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని,వరద ప్రవాహ వేగం పై దృష్టి సారించాలని తుమ్మల అధికారులను ఆదేశించారు .మున్నేటి పరిస్థితిని తనతో పాటు ప్రభుత్వ యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు .ప్రజల రక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **వాగులు,వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు**
- **అత్యవసర సమయాల్లో డయల్ 100**
- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై24(తరంగాలు) ఖమ్మం : జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో
ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాగులు,వంకలు దాటే ప్రయత్నం చేయవద్దనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు.వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఉరుములతో కూడిన వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు,పొలాల్లో పనిచేసే కూలీలు,పుశువులు,గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండకుండా. ..తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు,విధ్యుత్ స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు.పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని,పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని పెర్కొన్నారు.యువకులు
సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు,స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు.ఇప్పటికే చెరువులు,వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.చెరువులు,కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు,చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని,ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్,రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించామని అన్నారు.

## మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక**



నల్గొండ ఆర్ని,
జూలై 24,తరంగాలు: మూసి ప్రాజెక్ట్‌కు ఎగువ నుండి నిరంతరంగా నీరు వచ్చి చేరుతున్నందున ఈ నెల 25 న ఉదయం 8 గంటలకు మూసి ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.ప్రస్తుతం మూసీ నదిలోకి 1427 క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతున్నదని , ఈ నేపథ్యంలో, రిజర్వాయర్ నీటిమట్టం 645.00 అడుగుల పూర్తి స్థాయికి బదులుగా, 643.00 అడుగుల వద్ద నిర్వహించడానికి గాను రేపు, అనగా జూలై 25 న ఉదయం 8:00 గంటలకు మూసి ప్రాజెక్ట్ క్రెస్ట్ గేట్లను ఎత్తి 1260 క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల నల్గొండ జిల్లాలలోని మూసి నది పొడవునా ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నదిలోకి మనుషులను , పశువులను పంపవద్దని కోరారు. ముఖ్యంగా జిల్లాలోని
కేతేపల్లి,మాడుగులపల్లి,మిర్యాలగూడ మండలాల్ పరిధిలోనిబొప్పారం,కాసనగోడే,చీకటిగూడెం,కోత్తపేట,ఉప్పలపహాడ్,కొప్పోలె,భీమారం,అమంగల్ ,లక్ష్మీదేవి గూడెం,రావులపెం, రాజపేట,నర్సింహుల్‌గూడ,తక్కెలపాడు,కల్వపల్లి,అలగడప
రాయన్‌పాలెం,ముల్కల్ కల్వ, కేశవాపూర్,తుంటుకుంటవిల్ల,వాడపల్లి,వజీరాబాద్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.




## కస్టమర్ల ఖాతాల నుంచి కోట్ల రూపాయల దోపిడీ.. పరారీలో ఎస్‌బీఐ క్లర్క్



దేశంలో అత్యంత విశ్వసనీయంగా భావించబడే ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐలో సంచలన మోసం వెలుగులోకి వచ్చింది. ఓ శాఖలో పని చేస్తున్న క్లర్క్ అనేక మంది ఖాతాదారుల కోట్ల రూపాయలను నుంచి కాజేశాడు. ఆ వివరాలేంటో చూద్దాం.దేశంలో ప్రముఖ ప్రభుత్వ బ్యాంకైన ఓ ఎస్‌బీఐ బ్రాంచ్ నుంచి సంచలన మోసం వెలుగులోకి వచ్చింది. ఓ క్లర్క్ అనేక మంది కస్టమర్ల ఖాతాల నుంచి కోట్ల రూపాయలు తీసుకుని, పరారైన ఘటన సంచలనం రేపుతోంది.

ఫిక్స్‌డ్ డిపాజిట్లు, క్రెడిట్ లిమిట్‌ల నుంచి డబ్బు కాజేసిన ఈ మోసగాడు, బ్యాంక్ కస్టమర్ల జీవితాలను ఆర్థికంగా గందరగోళంలోకి నెట్టాడు. ఈ ఘటన పంజాబ్‌లోని ఫరీద్‌కోట్‌లోని సదీక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో చోటుచేసుకుంది.

## గూగుల్‌కు షాక్.. గత 10 ఏళ్లల్లో తొలిసారిగా ౯౦ శాతం దిగువకు సెర్చ్ మార్కెట్ వాటా




: సెర్చ్ మార్కెట్‌పై గట్టి ఆధిపత్యం కలిగిన గూగుల్‌కు ఎదురుగాలులు వీస్తున్నాయి. గత పదేళ్లల్లో తొలిసారిగా సెర్చ్ మార్కెట్‌లో గూగుల్ వాటా 90 శాతం దిగువకు పడిపోయింది. ఈ రంగంలో ఏఐ సాధనాల నుంచి గూగుల్‌కు పోటీ పెరుగుతోందని అనడానికి ఇదో సంకేతమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం సమాచారం కోసం జనాలు ఏఐ సాధనాల వైపు మళ్లుతున్నారని నిపుణులు చెబుతున్నారు. గూగుల్ సెర్చ్ వాటాలో దాదాపు 20 శాతం ప్రస్తుతం ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌జీపీటీ చేతిలో ఉందని చెబుతున్నారు. మైక్రోసాఫ్ట్‌కు చెందిన బింగ్ సెర్చ్ ఇంజెన్‌ను కూడా చాట్‌జీపీటీ మించిపోయినట్టు అంతర్జాతీయ మీడియాలో ఇటీవల పలు కథనాలు వెలువడ్డాయి.

### చాట్‌జీపీటీపై ఆసక్తి ఇందుకే

గూగుల్ సెర్చ్ ఫలితాలతో పోలిస్తే చాట్‌జీపీటీ ఇచ్చే సమాచారం మరింత సంపూర్ణంగా, సమగ్రమంగా ఉంటోందని కొందరు నిపుణులు చెబుతున్నారు. యాడ్స్ బెడద తక్కువగా ఉండటంతో పాటు పర్యటన వంటివి కూడా షెడ్యూల్ చేసుకునే అవకాశం చాట్‌జీపీటీతో ఉంది. గూగుల్‌లో ప్రశ్నలను అడగడం కంటే చాట్‌జీపీతో మెరుగైన ఫలితాలు ఉంటున్నాయని చెబుతున్నారు.

మరోవైపు, ఇతర సంస్థల ఏఐ సాధనాలకు పోటీగా గూగుల్ తన సెర్చ్ ఇంజెన్‌కు ఇటీవల ఏఐ మోడ్‌ను కూడా జత చేసింది. ఇక రెండో త్రైమాసికంలో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫబెట్ 96.2 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 14 శాతం ఎక్కువ. ఇక ఒక్కో షేర్‌పై రాబడి కూడా 22 శాతం పెరిగింది. ఎనలిస్టుల అంచనాలకు మించిన ఫలితాలు సాధిం చింది. అయితే, పెట్టుబ డిదారుల్లో మాత్రం ఆశించిన ఆసక్తి కనిపిం చలేదు. ఆదాయాల వివరాలు వెల్లడ య్యాక కూడా గూగుల్ షేర్లు 2 శాతానికి మించి లాభపడలేదు.

ఈసారి క్యాపిటల్ వ్యయాల కోసం గూగుల్ ముందుగా అనుకున్న దానికంటే 10 బిలియన్ డాలర్లు అదనంగా ఖర్చుచేయడం కారణమని కొందరు మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## అనిల్ అంబానీకి చెందిన 50 కంపెనీలపై ఈడీ సోదాలు




మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ, ముంబైలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన 50 కంపెనీలపై ఈడీ సోదాలు జరుపుతోంది. 35 చోట్ల ఈ సోదాలు చేస్తున్నారు. 25 మందిని ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. సీబీఐ తాజాగా..

మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ, ముంబైలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన 50 కంపెనీలపై ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) సోదాలు జరుపుతోంది. వీటికి సంబంధించి 35 చోట్ల ఈ సోదాలు చేస్తున్నారు. 25 మందిని ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తాజాగా నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల తర్వాత ఈడీ దాడులు జరుగుతుండటం విశేషం. ప్రాథమిక దర్యాప్తులో 'బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడిదారులు, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేయడం ద్వారా ప్రజా ధనాన్ని స్వాహా చేయడానికి ప్రణాళికాబద్ధమైన కుట్ర చేసినట్టు తేలింది. అంతేకాదు, అన్ సెక్యూర్డ్ లోన్స్ ప్రక్రియను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లతో సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచాలిచ్చినట్టు కూడా ఆరోపణలున్నాయి.

2017 – 2019 మధ్య, యస్ బ్యాంక్, రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న కంపెనీలకు సుమారు రూ. 3,000 కోట్ల రుణాలను పంపిణీ చేసినట్లు తెలుస్తోంది.

## షుగర్ ఉన్నవారికి మొక్కజొన్న మంచిదా? చెడ్డదా?

### నిపుణుల సూచన ఇదే..



వర్షాకాలంలో వేడి వేడి మొక్కజొన్న పొత్తులు తింటే ఆ థ్రిల్లే వేరంటారు ఆహార ప్రియులు. ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉండే మొక్కజొన్న ఆరోగ్యానికి చాలా మంచిది. రుచిలో కాస్తంత తియ్యగా ఉండటం వల్ల మొక్కజొన్నను తినేందుకు దయాబెటిస్ రోగుల్లో చాలామంది భయపడుతుంటారు. ఇంతకీ, ఇది షుగర్ ఉన్నవారికి మంచిదా? చెడ్డదా? నిపుణులు ఏమంటున్నారు..: షుగర్ ఉన్నవారికి మొక్కజొన్న మంచిదా? చెడ్డదా? నిపుణుల సూచన వర్షాకాలంలో వేడి వేడి మొక్కపొత్తులు ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తాయి. చిటపట చినుకులు కురిసే సమయంలో కాల్చిన మొక్కజొన్న కంకులు తింటే ఆ రుచే వేరంటారు ఫుడీస్. అందరికీ ఎంతగానో నచ్చే ఈ మొక్కజొన్న గింజలను సూప్, ఇతర వంటకాల్లోనూ తరచూ వేస్తుంటారు. అయితే, రుచిలో తియ్యగా ఉండటం వల్ల తినాలా? వద్దా? అనే సందేహం దయాబెటిస్ రోగుల్లో ఉండటం సహజమే. టేస్టీ అండ్ హెల్తీ ఫుడ్ అయిన మొక్కజొన్న తింట బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతాయా? ఎంత తినాలి? అనే ప్రశ్నలకు నిపుణుల సమాధానం ఇదే..

### షుగర్ ఉంటే మొక్కజొన్న తినొచ్చా?


దయాబెటిస్ ఉన్నవారికి మొక్కజొన్న తినకూడదనే రూలేం లేదు. మితంగా, సరైన విధంగా తింటే ఇది నిజంగా షుగర్ పేషెంట్లకు అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఇది ఫైబర్, అవసరమైన విటమిన్ సి, బి లు, ఖనిజాలు (మెగ్నీషియం, పొటాషియం) , యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇందులోని ఫైబర్ కంటెంట్ గ్లూకోజ్ లెవల్స్ పెరగకుండా అడ్డుకుంటుంది. అయితే, సరైన పరిమాణంలో తినాలని గుర్తుంచుకోండి.

### మొక్కజొన్న ఎలా తినాలి?

ప్రాసెస్ చేసిన మొక్కజొన్న ఉత్పత్తులు లేదా తీపి మొక్కజొన్న వంటకాలను ఎంచుకునే బదులు తాజా మొక్కజొన్నను చేర్చుకోవడానికి ప్రయత్నించండి. వీటిని కాల్చుకుని తినవచ్చు. ఉడకబెట్టి తినవచ్చు. సలాడ్లు, సూపులు, లేదా కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు.

## మెదడుపై పని ఒత్తిడి.. స్క్రీన్?ను ఎక్కువసేపు చూడడంతో సమస్యలు

విశ్రాంతి లేకపోవడం, పని ఒత్తిడి మెదడు జబ్బులకు దారితీస్తోందంటున్నారు వైద్యులు. మానసిక ఒత్తిడితో బీపీ, షుగర్ పెరగడం, డిజిటల్ ఓవర్‌లోడ్, నిరంతరం స్క్రీన్‌లను చూడటం మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇటీవల యువత ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటుందని వైద్యులు తెలిపారు. %ఎముఖ్రీష్ట్ర%: మెదడుపై పని ఒత్తిడి.. స్క్రీన్?ను ఎక్కువసేపు చూడడంతో సమస్యలు



– బీపీ, షుగర్ ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలి

– నేడు వరల్డ్ బ్రెయిన్

హైదరాబాద్ సిటీ: విశ్రాంతి లేకపోవడం, పని ఒత్తిడి మెదడు జబ్బులకు దారితీస్తోందంటున్నారు వైద్యులు. మానసిక ఒత్తిడితో బీపీ, షుగర్(%దీూ, ంబస్త్రుతీ%) పెరగడం, డిజిటల్ ఓవర్‌లోడ్, నిరంతరం స్క్రీన్‌లను చూడటం మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇటీవల యువత ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటుందని వైద్యులు తెలిపారు. గ్రేటర్ పరిధిలో ఆస్పత్రులకు వచ్చే బాధితుల్లో 25 శాతం మంది ఉంటున్నారన్నారు.



ప్రతీ రోజు ఓపీకి 60 మంది వస్తే వీరిలో 20 మంది ఈ తరహా సమస్యలో ఉంటున్నారని చెప్పారు. ఇందులో 25 నుంచి 45 ఏళ్ల వారు దాదాపు 30 శాతం మంది ఉంటారని న్యూరాలజిస్టులు చెప్పారు. ప్రస్తుతం మహిళల్లో కూడా ఈ సమస్య కనిపిస్తోందని, ఒత్తిడి, మధుమేహం, రక్తపోటు కారణాలతో మహిళల్లో పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు వివరించారు.

### ధూమపానం, ఆల్కహాల్‌తో..

15 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్న వారిలో ఆల్కహాల్ ధూమపానం తాగే వారే ఎక్కువగా ఉంటున్నారు. గ్రేటర్‌లో దాదాపు 30 నుంచి 40 శాతం పొగతాగే వారిలో ఈ వయస్సు వారే. ఈ వయస్సులో స్మోకింగ్ అలవాటు చేసుకున్న వారికి పదేళ్లు గడిచేసరికి మెదడు సమస్యలు వస్తున్నాయని వైద్యులు అంటున్నారు. స్మోకింగ్ వల్ల మెదడులో రక్తనాళాలు పూడుకుపోతాయంటున్నారు. చైన్ స్మోకర్స్‌లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుందన్నారు. ఎపిలెప్సీ, డిమెన్షియా, మల్టిపుల్ స్క్లిరోసిస్, మెదడు క్యాన్సర్ వంటి వ్యాధులు యువతను, వృద్ధులను ప్రభావితం చేస్తున్నాయి. చిరాకు, నిద్రలేమి, మరిచిపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.

### పోషకాహారం అవసరం

ఈ సంవత్సరపు థీమ్ 'మెదడు ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యల'పై దృష్టి సారించాల్సి ఉంటుంది. మెదడు సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలి. వాల్‌నట్స్, ఆకుకూరలు వంటి ఆహార పదార్థాలు మెదడుకు బాగా ఉపయోగపడతాయి. మెదడు పనితీరు బాగుండాలంటే పోషకాహారం ఎంతో అవసరం. టెక్నాలజీ మనకు సాధనం మాత్రమే. బ్రెయిన్ టెస్టులు, కాగ్నిటివ్ యాప్స్ మంచి పద్ధతులు అయినా, ఎక్కువగా స్క్రీన్ చూసే అలవాటు ఫోకస్‌ను దెబ్బతీస్తోంది.


### ఇలా చేస్తే మంచిది

మెదడుకు మేలు చేసే అలవాట్లలో.. ప్రతీరోజు 7–8 గంటలు నిద్రపోవడం, బి–విటమిన్లు, ఒమెగా–3 ఫ్యాటీ యాసిడ్లు వంటివి సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలి. ధ్యానం, మైండ్‌ఫుల్‌నెస్ విధానాల ద్వారా ఒత్తిడిని నియంత్రించుకోవచ్చు. స్క్రీన్‌లను చూడటం తగ్గించాలి. పిల్లలు స్కీన్‌ను ఎక్కువ సేపు చూస్తే కంటి చూపు, మాట్లాడే నైపుణ్యాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ప్రతీరోజూ 20 మంది మెదడు సంబంధిత సమస్యలతో ఆస్పత్రికి వస్తున్నారు. వీరిలో మైగ్రేన్, తలనొప్పి, తలతిరగడం, నిద్రలేమి, చేతులు, కాళ్లు తిమ్మిర్లు వంటి ఇబ్బందులున్నాయి.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...



# చిన్న సినిమా సైయారా ... పెద్ద విజయం




బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు-వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు-, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు- చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ-మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

# దాడిచేసిన వారిని వదలొద్దు

## రిసిప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన


మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ ఝా అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు- తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ ఝా రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి



జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు-. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.



## లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను





డిఫరెంట్ క్యారెక్షలు ఎంచుకుంటు-.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. . 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷-లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న.

# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు

## ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి. శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు-గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు-, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు- సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా-టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు.




సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.